ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts


సంపుటి - 03 సంచిక -26 పేజీలు - 8 వెల - 03/- బుధవారం13 మే 2026

# నీట్ పరీక్ష రద్దు

## రాజస్తాన్‌లో ప్రశ్నాపత్రం లీక్ : కేసు నమోదు చేసిన సీబీఐ

**మహారాష్ట్రలో ఒకరి అరెస్ట్**
**ఈనెల 3న దేశవ్యాప్తంగా జరిగిన పరీక్ష**
**22 లక్షల మంది విద్యార్థులకు నిరాశ**
**నిరుత్సాహంలో తల్లిదండ్రులు**
**మోడీ సర్కార్ వైఫల్యాలకు నిదర్శనం**
**మళ్లీ పరీక్ష నిర్వహిస్తాం..**
**: ఎన్‌టీఏ డీజీ అభిషేక్‌సింగ్**

**న్యూఢిల్లీ : మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మక ప్రవేశపరీక్ష నీట్ యూజీ-2026 రద్దయ్యింది. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం రాజస్తాన్‌లో లీక్ అయ్యిందనే ఆరోపణలతో ఈ ప్రవేశ పరీక్షను రద్దు




చేస్తున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. ఈ నెల 3వ తేదీ జరిగిన నీట్ పరీక్షను దేశవ్యాప్తంగా 22 లక్షలమంది రాసారు. పరీక్షల్ని సమర్థవంతంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రశ్నాపత్రం లీకైన విషయం నిర్ధారణ కాగానే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ కేంద్రాన్ని సంప్రదించారు. కేంద్రం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించింది. ఆ వెంటనే ప్రశ్నాపత్రాలు ముద్రించిన నాసిక్ ప్రింటింగ్ ప్రెస్ నుంచి ఒకర్ని ఆరెస్టు చేసినట్టు తెలిసింది. లీకేజీతో నష్టపోయిన ఆశావాహులకు న్యాయం చేయడానికి త్వరలో మళ్లీ పరీక్ష నిర్వహిస్తామనీ, దీనికి సంబంధించిన తేదీని త్వరలో ప్రకటిస్తామని ఎన్‌టీఏ పేర్కొంది. ఈ ప్రక్రియ పదిరోజుల్లో ప్రారంభమవుతుందని తెలిపింది. మళ్లీ పరీక్ష రాయబోయే విద్యార్థులు ఎవరూ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. పాత రిజిస్ట్రేషన్ డేటానే పరిగణలోకి తీసుకుంటామని**మిగతాది** 2లో...




# తెలంగాణకు 22, ఏపీకి 10 టీఎంసీలు

## కృష్ణా జలాలు పంపిణీ చేయాలని కేఆర్ఎంబీ నిర్ణయం

**ఈ నెల 14న మరోసారి సమావేశం**

**హైదరాబాద్ మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
వేసవిలో తాగు నీటి అవసరాలకు గాను తెలంగాణకు 22 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 10 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం హైదరాబాద్‌లోని జలసౌధలో **మిగతాది** 2లో...

# వారం రోజుల్లో ఎమ్మెల్యేల భవనాలను జీఏడీకి

**20 రోజుల్లో ఎమ్మెల్సీల భవనాలను జీఏడీకి అప్పగిస్తామన్న నారాయణ**
**అధికారులు, మంత్రుల భవనాలు కూడా తుది దశకు చేరుకున్నాయని వెల్లడి**
**ఐకానిక్ టవర్ల నిర్మాణాన్ని 2027 ఆగస్ట్ నాటికి పూర్తి చేయడమే లక్ష్యమన్న మంత్రి**




# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

**ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని**
**-ఎన్‌డిఏ ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు హాజరు**




# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

**కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు**



**హైదరాబాద్, మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. **మిగతాది** 2లో...

# బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు

**మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణల కేసు**
**మధ్యాహ్నం విచారణకు హాజరు కావాలని నోటీసులు**
**కేసును సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం**



**హైదరాబాద్, మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. మైనర్ బాలికపై లైంగిక దాడి చేశాడనే ఆరోపణలతో అతనిపై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విచారణకు హాజరు కావాలంటూ సిట్ నోటీసులు పంపించింది. **మిగతాది** 2లో...

# పార్టీ బలోపేతంపై ఫోకస్

## బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ భేటీ

**ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం నిర్వహించిన కేసీఆర్**
**పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం**
**పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఫోకస్**

**హైదరాబాద్, మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై ఈ భేటీలో స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.
రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం... జిల్లా, నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌ఛార్జుల నియామకం, అలాగే అంతర్గత కమిటీల ఏర్పాటుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడానికి ఈ సంస్థాగత మార్పులు దోహదపడతాయని నాయకత్వం భావిస్తోంది. **మిగతాది** 2లో...



# దేశవ్యాప్తంగా నిర్మాణాలపై రెండేళ్ల నిషేధం వార్తలను ఖండించిన నీతి ఆయోగ్

**ఈ మేరకు ఎలాంటి సిఫార్సు చేయలేదని**
**ఎక్స్ వేదికగా స్పష్టత**
**పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో నిర్మాణాలు ఆపాలంటూ తప్పుడు ప్రచారం**
**ప్రభుత్వ కార్యాలయాల పునర్నిర్మాణంపై వాయిదా సూచనలు ఇవ్వలేదని వెల్లడి**
**పెరిగిన వ్యయాలు, సరఫరా గొలుసు అంతరాయాలే కారణమంటూ తప్పుడు కథనాలు**



# పార్టీ బలోపేతంపై ఫోకస్



(మొదటి పేజీ తరువాయి)
ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ, మండలి పక్షాల ప్రముఖ నేతలు పాల్గొన్నారు. హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మధుసూదనాచారి, ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, బండ ప్రకాశ్ ముదిరాజ్, వి. గంగాధర్ గౌడ్, జోగినపల్లి సంతోశ్ కుమార్, నారదాసు లక్ష్మణరావు, ఆర్. శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, టి. జీవన్ రెడ్డి, సోమా భరత్ కుమార్ గుప్తా, సత్యవతి రాథోడ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సురేశ్ రెడ్డి, మహమూద్ అలీ, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు ఇతర రాజకీయ సవాళ్లపై ఈ సమావేశంలో నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రభుత్వ విధానాలపై పోరాటం చేస్తూనే, ప్రజల్లోకి పార్టీని మరింత సమర్థవంతంగా తీసుకువెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలను ఈ సమావేశంలో సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించాలని, అలాగే జిల్లా పర్యటనల ద్వారా క్యాడర్‌తో నేరుగా మమేకం కావాలని కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.

# బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)
మధ్యాహ్నం రెండు గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది.బండి భగీరథ్ కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీరియస్‌గా తీసుకుంది. కేసు విచారణ పారదర్శకంగా జరగాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీని ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కేసు సిట్ విచారిస్తోంది. బండి భగీరథ్‌పై బాధితురాలి తల్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. మరోవైపు, తనను హనీట్రాప్ చేశారని బండి భగీరథ్ కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

**హైకోర్టును ఆశ్రయించిన బండి సంజయ్ కుమారుడు**

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ తనపై నమోదైన పోక్సో కేసును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
తనపై నమోదైన కేసులో ఎలాంటి వాస్తవం లేదని, ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ భగీరథ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 14వ తేదీన (బుధవారం) హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో విచారణ జరగనుంది. న్యాయస్థానం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.
కేసు వివరాల్లోకి వెళితే... ఒక 17 ఏళ్ల మైనర్ బాలికను భగీరథ్ వేధిస్తున్నాడంటూ ఆ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మే 8వ తేదీన హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. అయితే, ఈ ఆరోపణలను భగీరథ్ తరపున వర్గాలు ఖండిస్తున్నాయి. ఇది కావాలని చేస్తున్న కుట్రగా వారు పేర్కొంటున్నారు.
మరో ఆసక్తికరమైన మలుపు ఏంటంటే... ఆ బాలిక, ఆమె తల్లి తనను డబ్బు కోసం బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని భగీరథ్ కూడా ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు అదే రోజు (మే 8) కరీంనగర్ పోలీసులు బాలిక, ఆమె తల్లిపై కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల విచారణ ప్రస్తుతం కొనసాగుతోంది.

# దేశవ్యాప్తంగా నిర్మాణాలపై రెండేళ్ల నిషేధం వార్తలను ఖండించిన నీతి ఆయోగ్

**ఈ మేరకు ఎలాంటి సిఫార్సు చేయలేదని ఎక్స్ వేదికగా స్పష్టత**

**పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో నిర్మాణాలు ఆపాలంటూ తప్పుడు ప్రచారం**

**ప్రభుత్వ కార్యాలయాల పునర్నిర్మాణంపై వాయిదా సూచనలు ఇవ్వలేదని వెల్లడి**

**పెరిగిన వ్యయాలు, సరఫరా గొలుసు అంతరాయాలే కారణమంటూ తప్పుడు కథనాలు**

**న్యూఢిల్లీ, మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
దేశవ్యాప్తంగా నిర్మాణ, కూల్చివేత కార్యకలాపాలను రెండేళ్ల పాటు నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు వస్తున్న వార్తలను నీతి ఆయోగ్ తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని మంగళవారం స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది.పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం, పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా దేశంలో నిర్మాణాలను రెండేళ్లు నిలిపివేయాలని నీతి ఆయోగ్ సలహా ఇచ్చినట్లు మే 12న ఒక మీడియా కథనం ప్రచురితమైంది. ఈ కథనాన్ని ఉటంకిస్తూ స్పందించిన నీతి ఆయోగ్, "నిర్మాణాలపై నిషేధం విధించాలని మా సంస్థ ఎలాంటి సిఫార్సు చేయలేదని స్పష్టం చేస్తున్నాం" అని పేర్కొంది.ముఖ్యంగా, ఢిల్లీలోని నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్, శాస్త్రి భవన్ వంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల కూల్చివేత, పునర్నిర్మాణ ప్రాజెక్టులను వాయిదా వేయాలని సూచించినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు. అయితే, ఈ భవనాల పునర్నిర్మాణ ప్రణాళికలను సంబంధిత మంత్రిత్వ శాఖలే చూసుకుంటున్నాయని, ఆ ప్రక్రియను వాయిదా వేయాలని తాము ఎలాంటి సూచన చేయలేదని నీతి ఆయోగ్ తేల్చిచెప్పింది.పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, ఇంధన వాడకాన్ని తగ్గించుకోవాలని, విదేశీ ప్రయాణాలను పరిమితం చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో నిర్మాణాలను నిలిపివేయాలన్న వదంతులకు ప్రాధాన్యత ఏర్పడింది. తాజాగా నీతి ఆయోగ్ ప్రకటనతో ఈ ప్రచారానికి తెరపడినట్లయింది.

# తెలంగాణకు 22, ఏపీకి 10 టీఎంసీలు

(మొదటి పేజీ తరువాయి)
జరిగిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలు, అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ఏ రాష్ట్రానికి ఎంత నీరు విడుదల చేయాలనే అంశంపై చర్చించి ఈ వేసవి వాటాలను బోర్డు నిర్ణయించింది. తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ నుంచి 10 టీఎంసీలు ఏపీకి, తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 5 టీఎంసీల వినియోగానికి కేఆర్ఎంబీ అనుమతిచ్చింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలిపిన తెలంగాణ, సాగర్‌లో ఏపీకి 10 టీఎంసీలు పోగా మిగిలిన మొత్తం నీరు తమకే చెందుతుందని వాదించింది. తాగునీటి అవసరాల కోసం నీటిని అడుగుతున్నట్టు ఏపీ ఈఎన్సీ తెలిపారు. మిగతా అంశాలు కాకుండా అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి కోసం వినియోగించుకునేలా నిర్ణయం తీసుకుందామని బోర్డు సభ్య కార్యదర్శి తెలిపారు. దాంతో రెండు రాష్ట్రాలు బోర్డు నిర్ణయాన్ని అంగీకరించారు. కాగా తమకు 18 టీఎంసీలు కావాలని తెలంగాణ అభ్యర్థించగా, మరో మూడు టీఎసీలు అదనంగా కేటాయించడం గమనార్హం. ఈ ఒప్పందం ఆగస్టు 15 వరకు అమల్లో ఉంటుందని కేఆర్ఎంబీ వర్గాలు తెలిపారు. ఈ నెల 14న కేఆర్ఎంబీ 21వ సమావేశం జరగనుంది. కృష్ణానది నీటి వాటాలు, శ్రీశైలం, నాగార్జున సాగర్ నిర్వహణ, ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజు, తెలంగాణ, ఏపీలకు చెందిన ఈఎన్‌సీలు రమేశ్‌బాబు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

(మొదటి పేజీ తరువాయి)
ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు తలెత్తవని.. ఏ సమస్య వచ్చినా కలెక్టర్లదే బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

## ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు -ఎన్‌డిఎ ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక

**గౌహతి, మే, 12 (రిపబ్లిక్ న్యూస్):** అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా



పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.
హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో, అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

# వారం రోజుల్లో ఎమ్మెల్యేల భవనాలను జీఏడీకి

**20 రోజుల్లో ఎమ్మెల్సీల భవనాలను జీఏడీకి అప్పగిస్తామన్న నారాయణ**

**అధికారులు, మంత్రుల భవనాలు కూడా తుది దశకు చేరుకున్నాయని వెల్లడి**

**ఐకానిక్ టవర్ల నిర్మాణాన్ని 2027 ఆగస్ట్ నాటికి పూర్తి చేయడమే లక్ష్యమన్న మంత్రి**

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం



పెరిగింది. నిర్ణీత గడువులోగా భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా, రాజధాని ప్రాంతంలో పర్యటించిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవనాలు దాదాపుగా పూర్తికావొచ్చాయని మంత్రి వెల్లడించారు. మరో వారం రోజుల్లో ఎమ్మెల్యే భవనాలను, మరో 20 రోజుల్లో ఎమ్మెల్సీ భవనాలను సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ)కు అప్పగిస్తామని తెలిపారు.
అధికారులు, మంత్రుల నివాస భవనాలు కూడా తుది దశకు చేరుకున్నాయని, మిగిలిన చిన్నపాటి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్టు మంత్రి తెలిపారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ప్లాట్ల కేటాయింపు ప్రక్రియపై కూడా మంత్రి క్లారిటీ ఇచ్చారు. ఇప్పటికే 98.6 శాతం మంది రైతులకు ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని, మిగిలిన స్వల్ప శాతం ప్లాట్లు కొన్ని వివాదాల కారణంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఇక అమరావతికి తలమానికంగా నిలిచే ఐకానిక్ టవర్ల నిర్మాణాన్ని 2027 ఆగస్ట్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# నీట్ పరీక్ష రద్దు

(మొదటి పేజీ తరువాయి)
వెల్లడించింది. గతంలో ఎంచుకున్న పరీక్షా కేంద్రాలే ఉంటాయనీ, ఎలాంటి అదనపు రుసుము ఉండబోదని తెలిపింది. నీట్ యూజీ పరీక్షను దేశవ్యాప్తంగా ఈ నెల 3న నిర్వహించారు. 551 నగరాలు, ఇతర దేశాల్లోని 14 సిటీల్లో నిర్వహించిన ఈ పరీక్ష?కు దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. తాజాగా పరీక్షను రద్దు చేస్తూ ఎన్‌టీఏ నుంచి ఊహించని ప్రకటన రావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది.

**సీబీఐ దర్యాప్తు.. కేసు నమోదు**

పేపర్ లీకేజీ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కేంద్రం నుంచి ఆదేశాలు రావడంతో సీబీఐ రంగంలోకి దిగింది. కేంద్ర విద్యాశాఖ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసింది. నేరపూరిత కుట్ర, మోసం, ఇతర నేరాలకు సంబంధించి బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు అధికారులు వెల్లడించారు. కాగా ఈ కేసును దర్యాప్తు చేస్తున్న రాజస్తాన్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్ గ్రూపు నుంచి సమాచారాన్ని సేకరించేందుకు త్వరలోనే అక్కడికి ఓ బృందాన్ని అధికారులు పంపనున్నారు. విచారణకు అవసరమైన అన్ని రికార్డులనూ సీబీఐకి అందించి పూర్తిగా సహకరిస్తామని ఎన్‌టీఏ స్పష్టం చేసింది.

**మహారాష్ట్రలో ఒకరి అరెస్ట్**

మహారాష్ట్ర పోలీసులు నీట్ లీకేజీ వ్యవహారంలో ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. నాశిక్‌లో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని పోలీసు అధికారి డీసీపీ కిరణ్‌కుమార్ చెప్పారు. రాజస్తాన్ నుంచి పోలీసుల బృందం వచ్చి ఆయనను కస్టడీలోకి తీసుకుంటుందని తెలిపారు. ఇటు పేపర్ లీకేజీ వ్యవహారం కూడా రాజకీయంగా తీవ్ర దుమారాన్నే రేపుతోంది. వరుస లీకేజీ ఘటనలపై కేంద్రం వైఫల్యాన్ని పలు పార్టీల నాయకులు ప్రశ్నిస్తున్నారు.
మొత్తం 720 మార్కులకు గాను దాదాపు 600 మార్కులు తారుమారు చేశారని, ఇది పరీక్ష సమగ్రతను తీవ్రంగా దెబ్బతీసిందని దుయ్యబట్టారు. పరీక్షలోని 180 ప్రశ్నల్లో దాదాపు 15 ప్రశ్నలు ఒక నమూనా ప్రశ్నపత్రంతో ముందుగానే పంపిణీ చేశారని, కెమిస్ట్రీ విభాగం నుంచి సుమారు 120 ప్రశ్నలు యథాతథంగా లీక్ అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ప్రతిష్టాత్మక నీట్ పరీక్షలలో జరుగుతున్న అవకతవకలకు మోడీ ప్రభుత్వమే నేరుగా బాధ్యత వహించాలని అన్నారు. పరీక్షల వ్యవస్థను కేంద్రీకరించడానికి మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల కలిగే దుష్ప్రభావాలను ఎస్ఎఫ్ఐతో సహా విద్యార్థి సంఘాలు, సమాజంలోని ఇతర వర్గాలు మొదటి నుంచే ఎత్తి చూపాయని తెలిపారు. మోడీ ప్రభుత్వం చేపట్టిన కేంద్రీకరణ ప్రయత్నాల ఫలితంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో పరీక్షల మాఫియాలు పుట్టుకొచ్చేందుకు మార్గం సుగమం చేశారని విమర్శించారు. భారీ స్థాయిలో ప్రవేశ పరీక్షల కోచింగ్ మార్కెట్‌ను ప్రోత్సహించి, నిస్సహాయ స్థితిలో ఉన్న దేశ మధ్యతరగతిని దోపిడీ, అభద్రతలోకి నెట్టివేసిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**13మందిని అరెస్ట్ చేసిన పోలీసులు**

రాజస్థాన్‌లోని సికార్‌లో నీట్ పేపర్ లీక్ కేసు వ్యవహారంలో 13 మందిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వీరిని పోలీసులు విచారిస్తున్నారు. 'గెస్ పేపర్' పేరుతో మార్కెట్‌లోకి ఈ నీట్ ప్రశ్నాపత్రం వచ్చింది. ప్రభుత్వం నిర్వహించిన ప్రశ్నాపత్రంతో ఈ 'గెస్ పేపర్' 100 శాతం సరి పోలినట్లు అధికారులు గుర్తించారు. అలాగే మే 3వ తేదీన ఈ నీట్ పరీక్ష నిర్వహించగా.. అంతకు ముందే ఈ పరీక్ష పేపర్ లీక్ అయినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ప్రశ్నాపత్రం రూ. 20 వేల నుంచి రూ. 2 లక్షల వరకు విక్రయించినట్లు గుర్తించారు. కేరళలోని ఒక ఎంబీబీఎస్ విద్యార్థి వద్ద ఈ పేపర్ లీక్ అయినట్లు పోలీసులు కనుగొన్నారు. మే 1వ తేదీన సికార్‌లోని స్నేహితుడితో ఎంబీబీఎస్ విద్యార్థి ఈ ప్రశ్నాపత్రం పంచుకున్నట్లు తెలుస్తుంది. ఆ తర్వాత కోచింగ్ సెంటర్లు, అభ్యర్థులకు ఈ పేపర్ లీక్ అయినట్లు సమాచారం.నైల్ పరీక్షల్లో అసలు ప్రశ్నాపత్రంలోని 140 ప్రశ్నలు సరి పోలాయి. ఈ 140 ప్రశ్నలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరలయ్యాయి. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరీక్ష నిర్వహించే తేదీలు త్వరలో ప్రకటిస్తామని వెల్లడించింది.

# దేవనకొండ క్రాస్ రోడ్ లో వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం

## జైశ్రీరామ్ ,జై హనుమాన్, నినాదాలతో మార్మోగిన దేవనకొండ క్రాస్ రోడ్

**దేవనకొండ, మే 12 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ క్రాస్ రోడ్లో శ్రీఆంజనేయస్వామి రథోత్సవం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు.హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.పండితులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేపట్టారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.
పూలతో చేసిన అలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి.హనుమాన్ మాలధారులు ప్రత్యేకంగా పాల్గొన్నారు.స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.అనంతరం శ్రీఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ప్రతిష్ఠించారు.రథోత్సవాన్ని ఆలయ అర్చకులుమంత్రోచ్చారణల మధ్య ప్రారంభించారు.భక్తులు "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు.రథం దేవనకొండ ప్రధాన వీధుల గుండా ఊరేగింది.రథోత్సవంలో మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.భజన బృందాలు ఆధ్యాత్మిక గీతాలతో భక్తులను



అలరించాయి.మంగళ వాయి ద్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.హారతులు ఇస్తూ భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.అనేక మంది భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.కొంతమంది భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది.రథోత్సవాన్ని చూసేందుకు సమీప గ్రామాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు.భక్తుల రద్దీ కారణంగా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు.ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.స్వచ్ఛంద సేవకులు భక్తులకు సహాయ సహకారాలు అందించారు.తాగునీరు, ప్రసాదాల పంపిణీ నిర్వహించారు.వృద్ధులు, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.కార్యక్రమం మొత్తం ప్రశాంతంగా సాగింది.ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.భక్తులు కార్యక్రమ నిర్వహణపై హర్షం వ్యక్తం చేశారు.హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ రథోత్సవం ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపిందని భక్తులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ప్రతి ఏడాది మరింత వైభవంగా నిర్వహించాలని కోరారు.
సాయంత్రం ప్రత్యేక హారతులతో కార్యక్రమం ముగిసింది.ప్రసాద వితరణ అనంతరం భక్తులు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.దేవనకొండలో జరిగిన ఈ రథోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# "బడి పిలుస్తోంది"తో దేవనకొండలో విద్యా చైతన్య ర్యాలీలు





**దేవనకొండ, మే 12( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**
దేవనకొండ మండలంలో "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు ఎం. ఉస్మాన్ బాషా (ఎంఈఓ-1), కె. విజయనిర్మలాదేవి (ఎంఈఓ-2) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచే లక్ష్యంతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. దేవనకొండ ప్రధాన కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో భారీ ర్యాలీ చేపట్టి విద్య ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.
విద్యార్థులు నినాదాలతో గ్రామ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ బడుల్లో చేరాలని చిన్నారులకు పిలుపునిచ్చారు.
దేవనకొండ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో కూడా "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనపై వివరించారు.ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు క్రీడలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ప్రతి చిన్నారికి విద్య హక్కు అని అధికారులు పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.2026 విద్యా సంవత్సరానికి సంబంధించి అంగన్‌వాడీలో 26 మంది, హైస్కూల్‌లో15మంది విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు వెల్లడించారు.



ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవనకొండ నూతన ఎమ్మార్వోగా వైకే రామేశ్వర్ రెడ్డి పదవి బాధ్యతలు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మార్వో వైకే రామేశ్వర్ రెడ్డి

**దేవనకొండ, మే 12( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండల నూతన ఎమ్మార్వోగా వైకే రామేశ్వర్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు.దేవనకొండ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది నూతన ఎమ్మార్వోకు స్వాగతం పలికారు. అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శు భాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మార్వో వైకే రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.మండల ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలనుత్వరితగతినపరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.భూమి వివాదాలు, ఆదాయ ధృవపత్రాలు, పాస్‌బుక్స్, ఇతర సేవలకు సంబంధించిన సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని



తెలిపారు.ప్రజలుకార్యాలయానికి వచ్చినప్పుడు ఇబ్బందులు పడకుండా సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రజలతోస్నేహపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.కార్యాలయంలో క్రమశిక్షణతో పాటు పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.మండల అభివృద్ధికి ప్రతి శాఖతో సమన్వయం చేసుకుని పనిచేస్తామని చెప్పారు.
అనవసర ఆలస్యాలకు తావు లేకుండా పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.
రైతులకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు.
ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని ఎమ్మార్వో పేర్కొన్నారు.ప్రజాసేవలో నిబద్ధతతో ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# నేమకల్ గ్రామ సేవకురాలు మృతి





**చిప్పగిరి, మే, 12,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నేమకల్ గ్రామంలో గ్రామ సేవకురాలు ప్రమీలమ్మ (52) మంగళవారం అనారోగ్యంతో మరణించారు, విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, ఆర్ ఐ సునీత, విఆర్ఓ లు వన్నూరు, మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ వీరేష్, రెవిన్యూ సిబ్బంది ,పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

# విలేఖరి తల్లి మృతి నివాళి లర్పించిన ఎంపీపీ, వైసిపి నాయకులు





**బేతంచెర్ల ప్రతినిధి, మే 12(రిపబ్లిక్ న్యూస్)** బేతంచెర్ల పట్టణంలోని దుర్గా పేట కాలనీకి చెందిన ప్రజాశక్తి విలేఖరి వేణుగోపాల్ తల్లి ముద్దవరం ప్రభావతమ్మ ( నాగలక్ష్మమ్మ) (83) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మండల సీనియర్ వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి . ప్రభావతమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళి లర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నడ్డి శ్రీనివాసులు, జెల్లా శ్రీను, గజ్జి మురళి, నత్తి అంజి, రాము తదితరులు పాల్గొన్నారు

# నన్నూరు గ్రామంలో బడి పిలుస్తుంది ప్రభుత్వ పాఠశాలల అవగాహన

### మండల విద్యాశాఖధికారి జి. ఓంకార్ యాదవ్




**ఓర్వకల్లు ప్రతినిధి, మే 12(రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం రోజుననన్నూరు గ్రామం నందు బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని గ్రామంలో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జీ ఓంకార్ యాదవ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. ఆదినారాయణ రెడ్డి, కె. నారాయణ, చీ. ఎ.క్రిష్ణారెడ్డి, జబీన్ బేగం, పెద్దస్వామి, మద్దిలేటి మరియు ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వీజూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అనగా మధ్యాహ్నం భోజనం పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, బెల్ట్, నోటు పుస్తకాలు మొదలగునవి ఉచితంగా అందజేస్తున్నారని తెలియజేయడం జరిగింది.



# ఘనంగా హనుమ జయంతి

**చౌడేపల్లి**
హనుమ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు చౌడేపల్లి కమలాంజనేయ స్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యులు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్ కు ఆకు పూజ, మహా మంగళహారతి వంటి కార్యక్రమాలు జరిగాయి.రాత్రి ఆకాశ దీప ఆరాధన గ్రామోత్సవం నిర్వహించారు. అదేవిధంగా కరణం వారి పల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలోనూ, గాండ్లపల్లి ఆంజనేయస్వామి ఆలయంలోనూ, నడుమూరు ఆంజనేయస్వామి ఆలయాలలో ,విశేష పూజలు నిర్వహించారు అంతేకాకుండా మండల వ్యాప్తంగా గల ఆంజనేయస్వామి శ్రీరామ ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకులను ఘనంగా నిర్వహించారు.



# మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## -మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ - మంత్రి నిమ్మలకు ఫరూక్, షరీఫ్ ల ప్రశంసల జల్లు

## రూ 4.52 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు - కూటమి శ్రేణుల భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీ



**పాలకొల్లు, మే 12( రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండిఫరూక్ అన్నారు. మంగళవారం

పాలకొల్లు నియోజకవర్గంలో పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో రూ 2.59 కోట్లుతో బ్రిడ్జిలు, రోడ్డు పనులకు రాష్ట్ర మంత్రులు ఫరూక్, నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. పాలకొల్లు పట్టణ 27వ వార్డులో రూ 1.93 కోట్లతో కమ్యూనిటీ భవన ముస్లిం షాది ఖానా భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తంగా రూ 4.52 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిన్నూరు గ్రామం నుంచి పాలకొల్లు లోని ముస్లిం షాది ఖానా వరకు కూటమి పార్టీ శ్రేణులతో కలిసి మంత్రులు ఫరూక్, నిమ్మల, షరీఫ్ లు మోటార్ సైకిల్ నడుపుతూ భారీ ర్యాలీగా వచ్చారు. ఈ ఈ కార్యక్రమాలతో పార్టీ శ్రేణుల్లో సందడి, నూతన ఉత్సాహం చోటు చేసుకుంది. షాదీ ఖానా వద్ద జరిగిన బహిరంగ సభకు మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. ఫరూక్, షరీఫ్ లను గజమాలవేసి శాలువా కప్పి మంత్రి నిమ్మల ఘనంగా సన్మానించారు. సభలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతిని కేవలం హామీలతో కాదు, స్పష్టమైన కార్యాచరణతో ముందుకు తీసుకువెళు తుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 3766 కోట్లు మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేయడం ద్వారా కూటమి చిత్తశుద్ధిని నిరూపించామన్నారు. మైనారిటీ వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు లు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందన్నారు . మంత్రి నిమ్మల గురించి ప్రస్తావిస్తూ ఓ బ్రాండ్ వంటి వారిని, ఏ కార్యక్రమం తలపెట్టిన వినూత్నంగా ఉంటుందని స్మశానంలో సైతం మంచం వేసుకొని పడుకుంటారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలకు వచ్చినప్పుడు మంత్రి నిమ్మల ప్రజలతో కలిసిన తీరు, మాట్లాడిన విధానాన్ని వివరిస్తూ పూర్తి పరిజ్ఞానం గల పొలిటిషన్ గా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ 1983 వరకు హైదరాబాద్ పాతబస్తీలో మత ఘర్షణలు ఉండేవని, ఆ తర్వాత ఆవిర్భవించిన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత ఘర్షణ లేకుండా ఎన్టీఆర్, చంద్రబాబులు కాపాడారన్నారు. మైనార్టీ వర్గీయులకు మేలు జరిగిందంటే టిడిపి ప్రభుత్వంలో మాత్రమేనన్నారు. తొలిసారిగా 1985లో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందన్నారు. మైనార్టీలకు ఎటువంటి మేలు చేయకపోగా దగా మోసం చేసింది మాత్రం వైసిపి ప్రభుత్వం లోనే అన్నారు. మైనార్టీ వర్గీల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మంత్రి నిమ్మల రామానాయుడు గురించి మాట్లాడుతూ మీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండడం నియోజకవర్గ ప్రజలకే కాదు రాష్ట్ర ప్రజలకు అదృష్టం అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై కష్టాలు, అవసరాలు తెలుసుకునే నిమ్మల రాజకీయాల్లో రాణించడం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఇటీవల యువనేత,మంత్రి నారా లోకేష్ సారథ్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రిగా, శాసనసభ్యునిగా, అన్ని విషయాల్లో నిమ్మలదే ఎప్పటికీ మొదటి స్థానం అని, ఆయన స్థానం కోసం పోటి పడకుండా రెండు నుంచి పోటీ పడాలని చెప్పారని గుర్తు చేశారు. నిమ్మల ఏ పనైనా అంకితభావంతో పూర్తి చేస్తారని, ఆయన ప్రజలు కార్యకర్తల మనసుల్లో నిలిచిపోతారన్నారు. పాలకొల్లులో వైసీపీకి అభ్యర్థి దొరకడమే కష్టమని, మరో 30 ఏళ్ల వరకు నిమ్మలదే స్థానమని షరీఫ్ తెలిపారు.

రాష్ట్రంలో మైనారిటీ ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 6090 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించడం ద్వారా మైనార్టీల అభివృద్ధిపై ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నామని అన్నారు.

గత వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీ వర్గాలకు సరైన సంక్షేమం, అభివృద్ధి జరగలేదని విమర్శించిన మంత్రి, ఆ సమయంలో జరిగిన ఘటనలు ముస్లిం వర్గీయులు ఇంకా మర్చిపోలేదన్నారు. మూడు రాజధానుల బిల్లు సమయంలో శాసన మండలిలో స్పీకర్ షరీఫ్ పై వైసీపీ సభ్యులు మూకమ్మడిగా దాడి చేయడం, ఓ మంత్రి గుండెలపై గుద్ది కులాన్ని సైతం దూషించి అరాచకం సృష్టించిన సంఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని గుర్తుచేశారు.ప్రస్తుతం ఇమామ్‌లకు నెలకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు చొప్పున 10 వేల మందికి రూ. 90 కోట్ల గౌరవ వేతనాలు అందిస్తున్నామని చెప్పారు. హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున 72 మందికి రూ. 72 లక్షలు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.

వక్ఫ్ బోర్డు, మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్ కమిటీలకు చైర్మన్‌లు, సభ్యులను నియమించడం ద్వారా మైనారిటీలకు ప్రాధాన్యత కల్పించామని మంత్రి వివరించారు.విద్యా రంగంలో కూడా మైనార్టీలకు ప్రోత్సాహం అందిస్తూ ఇటీవల జరిగిన డి ఎస్ సి లో 1650 మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని తెలిపారు. అలాగే సీఈడియం ద్వారా 2800 మందికి టెట్ కోచింగ్ అందించామని చెప్పారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా 4.38 లక్షల మందికి రూ. 3,511 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందిస్తుండగా, తల్లికి వందనం పథకం ద్వారా 92 వేల మందికి రూ. 127 కోట్లకు పైగా లబ్ధి చేకూర్చుతున్నామని వెల్లడించారు.

ఇక 19,215 మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద రూ. 263.95 కోట్లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాడు టిడిపి ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన ముస్లిం షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తిచేసేలా మంత్రి రామానాయుడు ప్రత్యేక నిధులు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ ఒక్కటే కాదు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు అహర్నిశలు అభివృద్ధి కోసం తపిస్తూ కోట్లాది రూపాయలు నిధులు తీసుకువచ్చేలా కష్టపడుతున్నారని, ఆయన పడే కష్టాన్ని వెలకట్టలేమని దేవుడిచ్చిన ఓపిక ఒక వరం వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధి, నరసాపురం పార్లమెంట్ టిడిపి మైనార్టీ విభాగ అధ్యక్షులు మహమ్మద్ జానీ, పట్టణ టిడిపి మైనార్టీ అధ్యక్షుడు షేక్ సిలార్, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజిని కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, ఎర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, రీయా, పీతల శ్రీనివాస్, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పోరాట ఫలితంగా, నంద్యాల ఎంపీ కృషితో నూతన రైలు

**మార్కాపురం గుంటకల్ నూతన రైలు పట్ల సీపీఐ హర్షం వ్యక్తం**

**గతంలో మాదిరిగానే హుబ్లీ విజయవాడ ప్యాసింజర్ రైలు నడపాలి**

**ప్రత్యేక కృషి చేసిన రైల్వే అధికారులు, ఎంపీ శబరి కి కృతజ్ఞతలు**








**బేతంచర్ల ప్రతినిధి, మే 13(రిపబ్లిక్ న్యూస్)** ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించాలని, రాజధాని ప్రాంతానికి రైల్వే కనెక్టివిటీ పెంచాలని చేసిన పోరాట ఫలితంగా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవతో గుంతకల్లు, మార్కాపురం నూతన రైలు వేయడం సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, ఎస్టియు జిల్లా కార్యదర్శి అజామ్ బేగ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా.తిరుమలేష్, డి.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ ల ఆద్వర్యంలో బేతంచెర్ల రైల్వే స్టేషన్ నందు నూతన రైలుకు స్వాగతం పలికి అనంతరం స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన రైలు ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమే అయినప్పటికీ గతంలో ప్రజలందరికీ ఉపయోగపడిన హుబ్లీ విజయవాడ ప్యాసింజర్ రైలు పునరుద్ధరించి గతంలో మాదిరిగా నడపాలని కోరారు, పారిశ్రామిక కేంద్రమైన బేతంచెర్ల పట్టణంలో కరోనా సందర్భంగా రద్దయిన ప్రశాంతి, పెద్ద అమరావతి, చిన్న అమరావతి, కర్నూలు విశాఖపట్నం, రాయచూరు కాకినాడ, అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను పునరుద్ధరించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, నంద్యాల ఎంపీ శబరి , మరింత చొరవ చూపి సాధారణ, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రయాణికులకు, చిరు వ్యాపారస్తులకు, పండ్లు, పూలు, టీ, అమ్ముకునేవారు, ఇతర రాష్ట్రాలకు వెళ్లే పాలిష్ బండల కట్టర్లు వందలాది కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని చౌకైన రైల్వే రవాణాను మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు, కేవలం కంటితుడుపు చర్యలుగా కాకుండా అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేందుకు భవిష్యత్తులో సీపీఐ, ఇతర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మధు, సీపీఐ నాయకులు ఎల్లకృష్ణ, ధనుంజయ, పూసల రాముడు, ఉదయ్, ఖదీర్, దేవరాజు, హుస్సేన్, మధు, తదితరులు పాల్గొన్నారు

# మహానందిలో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు





**మహానంది, మే 12, (రిపబ్లిక్ న్యూస్)**నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ సేవా క్షేత్రమైన మహానందిలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుక సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏఈఓ ఎరమల మధు, వేద పండితులు బ్రహ్మశ్రీ చెందూరి రవిశంకర్ అవధాని, ఆలయ ముఖ్య అర్చకులు ప్రకాశం శర్మ, వేద పండితులు హనుమంతు శర్మలు స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో కొలువైన ఆంజనేయ స్వామికి విశేష అభిషేక, అర్చన పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి వడ మాల అలంకారంతో పాటు చేపట్టిన దీపాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారికి వడపప్పు, పానకం నైవేద్యంగా సమర్పించిన అనంతరం భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన వేలాదిమంది భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవం.

**రైల్వే కోడూరు మే 12 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు పంచాయతీ పరిధిలోని పెద్దఓరంపాడు చెరువు కట్ట మీద వెలసిన అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవం అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించడం జరిగినది,

పెద్దఓరంపాడు గ్రామానికి చెందిన పాతూరి నందకుమార్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవం జరిగినది ఉదయం నుండి భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్దఓరంపాడు పాపిరెడ్డిపల్లి చిన్నఓరంపాడు ఓబులవారిపల్లి కొర్లకుంట రైల్వేకోడూరు వై కోట గాదెల నూకనపల్లె మంగంపేట సురపరాజుపల్లి తదితర గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో గుడి ప్రాంగణం మార్మోగినది వివిధ రకాల విద్యుత్ దీప అలంకారాలతో సుందరంగా గుడిని అలంకరించారుఈ సందర్భంగా గుడిలో భక్తులు భజన బృందాలు మంగళ




వాయిద్యాలతో కోలాటం ఆటపాటలతో భక్తులు నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసుదేవరెడ్డి పున్నాటి, మాజీ జెడ్పిటిసి, మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కవులూరి గజేంద్రనాయుడు, వైఎస్ఆర్సిపి రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్ మరియు రైల్వే డిఆర్సి సభ్యుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి అభయాంజనేయ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు సుమారు 800 మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నరని అభయ ఆంజనేయస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు అన్నారు , సాయంత్రం అభయాంజనేయ స్వామి రథోత్సవం గుడి చుట్టూ ప్రదక్షిణలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాతూరి నందకుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు అభయాంజనేయ స్వామికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు,హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో



కళకళలాడింది.ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.పండితులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేపట్టారు.



స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.

హారతులు ఇస్తూ భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.అనేక మంది భక్తులు మొక్కులు చెల్లిం చుకున్నారు ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది.భక్తుల రద్దీ కారణంగా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు.

ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు తన సిబ్బందిని పంపించి చర్యలు చేపట్టారు.స్వచ్ఛంద సేవకులు భక్తులకు సహాయ సహకారాలు అందించారు.తాగునీరు, ప్రసాదాల పంపిణీ నిర్వహించారు.వృద్ధులు, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ప్రతి ఏడాది మరింత వైభవంగా నిర్వహించాలని నందకుమార్ రెడ్డి కుటుంబం అన్నారు,

సాయంత్రం ప్రత్యేక హారతులతో కార్యక్రమం ముగిసింది.ప్రసాద వితరణ అనంతరం భక్తులు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. పెద్దఓరంపాడు చెరువు కట్ట మీద వెలసిన అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
బుధవారం13 మే 2026

# సంగారెడ్డి జిల్లా హౌసింగ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్

## శ్రీ చలపతిరావును కలిసిన మీ సామ్రాట్ గోవర్ధన్



**ఆందోల్ ప్రతినిధి మే 12( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
హౌసింగ్ డిపార్ట్మెంట్ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ శ్రీ చలపతి రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన సామ్రాట్ గోవర్ధన్ సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నివాసం లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదల కు న్యాయం చేయగలరని దానివల్ల పేదలు ఆత్మగౌరవంతో జీవిస్తారని సమాజంలో ఉన్నత విలువలతో కూడిన జీవనాన్ని కొనసాగిస్తారని అన్నారు ఈ విషయంలో జిల్లా అధికారి చలపతిరావు స్పందిస్తూ జిల్లాలో సుమారు 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని కానీ అందులో కేవలం 2000 మాత్రమే నిర్మాణంలో ఉన్నాయని ఆసక్తి గల వ్యక్తులు దరఖాస్తు చేసుకుంటే మేము ఇండ్లు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేదలందరికీ న్యాయం చేయాలని ఉద్దేశంతో మాట్లాడారు కాబట్టి జిల్లాలోని ఎవరైనా నివాసానికి యోగ్యంలేని ఇల్లు ఉండి పక్కా ఇల్లు నిర్మించుకోవాలని ఉద్దేశం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు ఇట్టి విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చినందుకు సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ గారిని అభినందించారు సానుకూలంగా స్పందించిన జిల్లా అధికారి చలపతిరావు గారికి కృతజ్ఞతలు తెలిపిన విల్ సప్లై విజిలెన్స్ కమిటీ బృందం

# జోగిపేట బస్టాండ్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంఘ సభ్యులు



**ఆందోల్ ప్రతినిధి మే 12( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** ఈరోజు తెలంగాణ ముదిరాజ్ సామాజీక చైతన్య సొసైటీ ద్వారా జోగిపేట బస్టాండ్ లో చల్లటి చలివేంద్రాన్ని తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహం తీర్చే చలివేంద్రాన్ని ఏర్పాటు చేయించడం చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నాను. అని అన్నారు. బస్టాండ్ లో ప్రయాణికులు ఆర్టీసీ డ్రైవర్ లు కండక్టర్ లు ఇబ్బంది పడకుండా త్రాగే నీరు అందుబాటులో ఉంటే బాగుంటుందని ఆలోచించి ఎవ్వరు కూడా వేసవికాలములో దప్పికకు ఇబ్బంది పడకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ) బాయికాడి భూమయ్య, డాకూరి రఘునాథ్, మానయ్య, అబ్బాస్ అలీ, నజీర్, చోటు ఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు.


## ..కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్న ఎస్పీ సునీల్ షోరాణ్.




**నంద్యాల క్రైమ్ మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతున్న హనుమాన్ శోభాయాత్రల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ స్వయంగా క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షిస్తూ, భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారు.
నంద్యాల పట్టణ కేంద్రంలో జరుగుతున్న హనుమాన్ శోభాయాత్ర సాగుతున్న తీరును కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఎస్పీ సునీల్ షోరాణ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమైన జంక్షన్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఊరేగింపును ఎప్పటికప్పుడు గమనిస్తూ గ్రౌండ్ లెవల్ అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు.నంద్యాల టౌన్ నందు శోభాయాత్ర సాగే మార్గాల్లో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎక్కడికక్కడ ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. వాహనదారులు పోలీసులకు సహకరించి పోలీసులు నిర్దేశించిన మార్గంలో వెళ్లడం జరిగిందన్నారు. జిల్లా అంతటా మత సామరస్యాన్ని కాపాడుతూ, ఉత్సాహంగా శోభాయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు."ప్రజలు ప్రశాంత వాతావరణంలో హనుమాన్ శోభాయాత్రను జరుపుకున్నారని. ప్రతి అడుగులోనూ పోలీసు నిఘా ఉంటుంది. ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత."అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీస్ అధికారులతో పాటు సివిల్ పోలీసులు ఏ ఆర్ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారు.

# శ్రీ కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ప్రత్యేక పూజలు..!

## ..ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.



**పాణ్యం/కొత్తూరు మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల ఆర్డీవో సి.విశ్వనాథ్ కుటుంబ సభ్యులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు ఆర్డీవో సి.విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని దినాలను 100 శాతం వినియోగించుకోవాలి.

## ..జలధార - జలహారతి పనులు సక్రమంగా వెంటనే జరగాలి.

## ..45 లక్షల మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి.

## ..జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



**కర్నూలు మే, 12 (రిపబ్లిక్ న్యూస్):** ఉపాధి హామీ పథకం కింద జిల్లాకు కేటాయించిన అన్ని పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని , 45 లక్షల మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జలధార – జలహారతి పథకం సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.
మంగళవారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి జలధార – జలహారతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కర్నూలు జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని 100 శాతం సద్వినియోగం చేసే చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీడీవో లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఏ గ్రామంలో అయితే సద్వినియోగం కాలేదు ఆ గ్రామాల లో టామ్–టామ్ వేయించి అక్కడకు వెళ్లి గ్రామ సభ నిర్వహించి ఎప్పటికప్పుడు మీకు రావలసిన వేతనం వెంటనే వస్తుందని తెలియజేయాలని, వారికి ఉన్న ఉపాధి హామీ పని దినాలను తెలియజేయాలని తద్వారా 100 శాతం పథకాన్ని సద్వినియోగం చేసే చర్యలు చేయాలని ఆదేశించారు. జలధార – జలహారతి పథకానికి సంబంధించిన అనుమతి పొందిన పనులు గ్రౌండ్ అయినవి పూర్తి అయిన విషయాలు అన్ని ఎప్పటికప్పుడు " ఏపీ రిమ్స్ యాప్ " లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన పనులు అన్ని క్యాప్చర్ చేయాలని ఆదేశించారు.
ఈ పనులన్నింటిని సమయంలోపల పూర్తి చేసే విధంగా ఎంపీడీవోలు కూడా ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎప్పటికప్పుడు పూర్తిగా మానిటర్ చేసి లేబర్ కాంపోనెంట్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తుగ్గలి, మంత్రాలయం, కోసిగి, ఆలూరు మొదలగు మండలాలలో పనులు పూర్తి చేయడం లేబర్ కాంపోనెంట్ సద్వినియోగం చేయడం జరిగిందని అభినందించారు. గోనెగండ్ల , పెద్దకడబూరు మొదలగు మండలాలు వెనుకబడి ఉండడానికి గల కారణాలు తెలుసుకొని బాగా పనిచేసిన మండలాలతో పోల్చుకోమని తెలుపుతూ వారు చేసిన విధంగా చేయవలసింది గా తగు సూచనలు జారీ చేశారు.
మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు , వాగులు , పర్కులేషన్ ట్యాంకులు , క్యాచ్మెంట్ ఏరియాలలో వర్షం నీరు ముందుకు వెళ్ళిపోకుండా ఎక్కడికి అక్కడ భూగర్భ జలాలుగా మారే విధంగా గుంతలు తీసే విధానాన్ని , చెక్ డాం పూడిక తో నిండిపోకుండా తీసుకొనవలసిన చర్యలు మరియు రూ 1,80,000 ల తో భూగర్భ జలాలు పెంచడానికి " రీఛార్జ్ షాఫ్ట్ ఇంజక్షన్ వెల్ "ను నిర్మించడానికి చేయవలసిన పనుల విధానం గురించి వివరించారు. జిల్లా విస్తీర్ణంలో 50 శాతం లో చెట్లు ఉండాలన్న లక్ష్యంతో ఈ సంవత్సరం కు గాను 45 లక్షల వివిధ రకాల మొక్కలు నాటే కార్యక్రమం ప్రణాళిక పై అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. నీటి సదుపాయం లేని పొలాలు మరియు నీటి సదుపాయం ఉన్న పొలాల రైతులను రైతు సేవ కేంద్రాల ద్వారా గుర్తించి వారి పొలాలలో 25 లక్షల వివిధ రకాల పండ్ల మొక్కలను పెంచే చర్యలు తీసుకోవాల్సిందిగా ఉద్యాన శాఖ అధికారి , ఎంపీడీవో లను , డ్వామా సిబ్బందిని ఆదేశించారు. జిల్లా అటవీ శాఖ వారు వివిధ మార్గాల ద్వారా అందించే మిగిలిన 20 లక్షల మొక్కలను డీఈవో, డిఆర్డిఏ, డీ డబ్ల్యూ ఎం ఏ, మెప్మా , మున్సిపాలిటీలు, ఆర్టీసీ , పీడీ జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ వారి సహకారంతో వారి సంస్థల పరిధిలో, విద్యా ప్రాంగణాల లో విద్యార్థుల చే, వ్యాపార సంస్థల లో వారిచే మొక్కలు నాటించే కార్యక్రమాలు ముమ్మరంగా చేయవలసిన ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి డిఆర్వో (ఇన్చార్జి) చిరంజీవి , డ్వామా పిడి నరసింహారెడ్డి , జిల్లా పరిషత్ సీఈవో రమణారెడ్డి , కర్నూల్ మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , ఇరిగేషన్ డిఈ క్రిష్టన్న , సునీల్ కుమార్ డిడి గ్రౌండ్ వాటర్, హార్టికల్చర్ ఏడి రాజా కృష్ణారెడ్డి జిల్లా ఎంపీడీవోలు, ఏపీ డి లు ప్రత్యక్షంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇతర అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు.

# మధుమణి ఈ ఎన్ టి ఫెలోషిప్ కోర్స్.

## ..ఒక సంవత్సరం ఈ ఎన్ టి ఫెలోషిప్ కోర్స్ పూర్తిచేసిన డాక్టర్ సురేఖకు సర్టిఫికెట్ ప్రదానం.

## ..యువ ఈ ఎన్ టి వైద్యులకు మధుమణి ఫెలోషిప్ కోర్స్ లో శిక్షణ ఇస్తున్నాం: డాక్టర్ మధుసూదనరావు.

## ..యువ వైద్యులకు ఫెలోషిప్ కోర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం అభినందనీయం: డాక్టర్ రవి కృష్ణ.




**నంద్యాల మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాలలో ఉన్న మధుమణి చెవి ముక్కు గొంతు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల సహకారంతో యువ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులకు ఆధునిక ఈ ఎన్ టి చికిత్స విధానాలలో శిక్షణ ఇవ్వడం కోసం ఒక సంవత్సరం ఫెలోషిప్ కోర్సులను నిర్వహిస్తున్నారు. ఒక సంవత్సరానికి ఒక్క సీటు మాత్రమే అవకాశం ఉంటుంది.
గత సంవత్సరం కాలంగా ఈ ఫెలోషిప్ కోర్స్ శిక్షణ పొందిన ఈవో ఈఎన్టీ వైద్యురాలు డాక్టర్ సురేఖకు మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో నిర్వహించిన సర్టిఫికెట్ ప్రదాన ఉత్సవంలో ఫెలోషిప్ సర్టిఫికెట్ ని మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ చిత్తలూరి మధుసూదనరావు, ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అందజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ మధుమణి చెవి ముక్కు గొంతు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి అత్యంత ఆధునికమైనటువంటి పరికరాలు, ఆధునిక స్టీల్ ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేసి అత్యున్నత ప్రమాణాలతో వైద్య చికిత్సలు అందిస్తున్నామని, ఇక్కడున్న వసతులతో యువ చెవి ముక్కు గొంతు వైద్యులకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారు వివిధ ప్రాంతాలలో అక్కడ ఉన్న ప్రజలకు మెరుగైన ఉన్నత స్థాయి వైద్యం అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందనే ఉద్దేశంతో ఈ ఫెలోషిప్ కోర్సులను ప్రారంభించామని తెలిపారు. ఫెలోషిప్ శిక్షణ పొందే వారికి నెలకు 50వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తున్నామని, గతంలో తమ ఆసుపత్రిలో ఈ కోర్సులో 35 మంది శిక్షణ పొంది వివిధ ప్రాంతాలలో తమ వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత ఆధునిక చెవి ముక్కు గొంతు చికిత్సల వసతులు ఉన్న ఆసుపత్రుల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచే మధుమణి నంద్యాల ఆసుపత్రిలో యువ వైద్యులకు చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సలలో మెలకువలు నేర్పించడం, తద్వారా శిక్షణ పొందిన వారు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉత్తమ సేవలు అందించడానికి దోహదపడుతున్నారని మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు, ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్, డాక్టర్ రోహిత్ లను అభినందించారు.
డాక్టర్ చిత్తలూరి మణిదీప్ మాట్లాడుతూ ఉన్నతస్థాయి ప్రమాణాలు కలిగిన అత్యాధునిక పరికరాలు, వసతులతో నగరాలలోని కార్పొరేట్ స్థాయి వైద్యం నంద్యాల స్థాయి వ్యయంతో అందిస్తున్నామని, ప్రతి ఏటా నిర్వహించే ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం ఈ సంవత్సరం కూడా జూలై నెలలో నిర్వహించబోతున్నామని, వందమంది నిరుపేద రోగులకు ఉచిత శస్త్ర చికిత్సలు చేస్తామని ప్రకటించారు.
ఫెలోషిప్ కోర్స్ పూర్తి చేసిన డాక్టర్ సురేఖ మాట్లాడుతూ ఒక సంవత్సరం కాలంలో చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సలు ,వైద్య చికిత్సలు అందించడంలో చక్కటి తర్ఫీదును ఇచ్చినందుకు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుసూదన్ రావుకు డాక్టర్ మణిదీప్ కు డాక్టర్ రోహిత్ కు ధన్యవాదాలు తెలిపారు.
భవిష్యత్తులో ఈ శిక్షణ తాను ప్రాక్టీస్ చేసే ప్రాంతంలో ప్రజలకు మంచి సేవలు అందించడానికి ఉపకరిస్తుందని, ప్రజలకు ఉన్నత స్థాయి వైద్యం అందుబాటులో ఉన్న వ్యయంతో చేయాలన్నదే తన ధ్యేయం అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రవి కృష్ణ,నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి, , నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి,డాక్టర్ చిత్తలూరి మణిదీప్,డాక్టర్ రోహిత్, మధుమణి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# విమానాశ్రయంలా నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధి.

## ..రైలు ప్రయాణికులకు ఆధునిక వసతి, తక్కువ చార్జీ, సురక్షిత ప్రయాణం లక్ష్యం.

## ..అట్టహాసంగా గుంతకల్లు - మార్కాపురం పగటిపూట ఫ్యాసింజర్ రైలును ప్రారంభించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
విమానాశ్రయంలా నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధి చేశామని, మరింత ఆధునికరించి రైలు ప్రయాణికులకు ఆధునిక వసతి, తక్కువ చార్జీ, సురక్షిత ప్రయాణం లక్ష్యంగా పనిచేస్తున్నామని, నంద్యాల జిల్లా రైలు ప్రయాణికుల చిరకాలిక స్వప్నం నంద్యాల నుంచి గుంతకల్లుకు పగటిపూట రైలును నేడు ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
మంగళవారం నంద్యాల రైల్వే స్టేషన్ లో దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డి ఆర్ ఎం సుధేష్టసేన్ తో కలిసి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుంతకల్లు వయా నంద్యాల మీదుగా మార్కాపురం రోడ్డు వరకు నూతన ఫ్యాసింజర్ రైలును జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ లో రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన నూతన రైలు ప్రారంభ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా ప్రజలు అమ్మా నంద్యాల నుంచి గుంతకల్లు వైపు పగటిపూట ఒక్క రైలు లేదు, అన్ని రైళ్లు అర్ధరాత్రి ఉన్నాయి ఎలాగైన పగటి పూట ఫ్యాసింజర్ రైలు నడిచేలా చూడాలని వినతి పత్రాలు ఇచ్చారని, ప్రజల వినతిని తాను పార్లమెంట్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్టవ్ దృష్టికి తీసుకెళ్లగా ఒక్క క్షణం ఆలోచించ కుండా మీ విన్నపంను త్వరలో కార్యరూపం ధాలుస్తానని, వెంటనే రైల్వే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, దక్షిణ మధ్య రైల్వే శాఖ ఉన్నతాధికారులు కూడా వెంటనే స్పందించి నేడు నూతన రైలును ప్రారంభించుకుంటున్నామని, నంద్యాల జిల్లా ప్రజల తరుపున కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్ణవ్ కు, దక్షిణ మధ్య రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
నంద్యాల మీదుగా అజ్మీర్, శబరి మల, కడప ఇస్తేమాలకు ప్రత్యేక రైళ్లు వేయించామని, రైలు ప్రయాణికుల కోరిక మేరకు నంద్యాల మీదుగా మరి కొన్ని రెగ్యులర్ రైళ్లు నడిసేలా చూస్తామని, నంద్యాల, బనగానపల్లె, కోవెలకుంట్ల, బేతంచెర్ల, డోన్ రైల్వే స్టేషన్లలో ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి నూనెపల్లి రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణం భూసేకరణ సమస్య వివరించగా తప్పకుండా చేద్దాం అన్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.
కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే రూ. 24 కోట్లతో నంద్యాల రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులు జరుగుతున్నాయని, నంద్యాలకు రైల్వే గూడ్స్ స్టేషన్ కొత్తగా మంజూరు అయిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రకటించారు. నంద్యాలకు ఫిట్ లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వంను కోరామని, దశలవారీగా అన్ని రైల్వే సమస్యలు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మీ అందరి సహకారంతో సాధించుకుంటాం అన్న నమ్మకం ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888

# అగ్నిమాపక శాఖలో ఖాళీల భర్తీకి హోంమంత్రి ఆదేశాలు

అమరావతి, **మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
అగ్నిమాపక శాఖ పనితీరుపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత ) సచివాలయంలో ఈరోజు (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు.




విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. అగ్నిమాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పందన సమయాన్ని 30 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్‌పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి ఫైర్‌స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు.

**ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలి..**

లైసెన్స్ పొడిగింపులకు ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని హోంమంత్రి అనిత సూచించారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్రణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లలో ఫైర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా శిక్షణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ నమూనాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక అత్యవసర సేవలను 112 సేవలతో సమన్వయం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

# వైసీపీ నేత నిత్యానందరెడ్డికి 14 రోజుల రిమాండ్

**పెద్ద దస్తగిరి హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిత్యానందరెడ్డి**

**ఈరోజు కోర్టులో హాజరుపరిచిన పోలీసులు**

**రిమాండ్ విధించడంతో కడప సెంట్రల్ జైలుకు తరలించిన పోలీసులు**


**కడప మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
కడప జిల్లా రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పెద్ద దస్తగిరి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత నిత్యానందరెడ్డికి న్యాయస్థానం రిమాండ్ విధించింది. పెద్ద దస్తగిరి హత్య కేసులో అరెస్టయిన వైసీపీ నేత నిత్యానందరెడ్డిని పోలీసులు ఈరోజు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయస్థానం ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఆయన్ని కడప సెంట్రల్ జైలుకు తరలించారు.



కడప జిల్లాలో కీలక నేతగా ఉన్న నిత్యానందరెడ్డి అరెస్ట్, రిమాండ్ ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. ఫ్యాక్షన్ రాజకీయాలు, పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందా అనే కోణంలో చర్చ సాగుతోంది. ఈ కేసు తదుపరి విచారణలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# సనాతన ధర్మం పనికిరానిది ..

## రద్దు చేయాలి: ఉదయనిధి స్టాలిన్



**మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
డిఎంకె నేత, మాజీ మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సనాతన ధర్మం ప్రజలను మతం పేరిట విభజిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు స్టాలిన్ కుమారుడు అయిన ఉదయనిధి . 2023 సెప్టెంబర్‌లో లో కూడా సనాతన ధర్మంపై ఇదే వ్యాఖ్యలు చేసి, పలు తీవ్రస్థాయి విమర్శలకు గురి అయ్యారు. తమిళనాడు అసెంబ్లీలో ఉదయనిధి స్టాలిన్ తొలిసారిగా ప్రతిపక్ష నేత హోదాలో ప్రసంగించారు. సనాతన ధర్మం అనేక అనర్థాలకు దారితీస్తోందని, విభేదాలను పెంచుతోందని, తమిళనాడులో ఈ వాదాన్ని తలెత్తనిచ్చేది లేదని ఉద్వేగభరితంగా తెలిపారు. తమిళ గీతానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తొలి ప్రాధాన్యత ఉండాల్సిందేనని, అతి క్రమణను సహించేది లేదని స్పష్టం చేశారు
తమిళనాడులో అదికారిక లేదా ఏ ఇతర కార్యక్రమాల్లో అయిన జాతీయ గీతానికి ముందుగానే తమిళ తాయ్ వజతూ గీతాలాపనం ఉండాల్సిందే అన్నారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఏ అధికారిక కార్యక్మంలో అయినా, ఇతర చోట్ల అయినా ముందు వందేమాతరం తరువాత జనగణమన తరువాతనే వేరే గీతాలను ఆలాపించాల్సి ఉంటుందని అధికారిక ఉత్తర్వులతో నోటిఫికేషన్ వెలువరించింది. విజయ్ ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమం దశలో జరిగిన ఘటనను ఆయన ప్రస్తావించారు. ఇది తొలి పొరపాటు అనుకుంటున్నామని, ఇకపై ఇటువంటివి జరగడానికి వీల్లేదని సిఎం విజయ్‌కు చురకలు పెట్టారు.

# మోదీ పొదుపు మంత్రం...

# రియల్ ఎస్టేట్‌కు దెబ్బేనా?

**ఇంధన పొదుపు కోసం వర్క్ ఫ్రమ్ హోమ్‌ను పరిశీలించాలన్న ప్రధాని మోదీ**

**రికార్డు స్థాయిలో కోలుకున్న కమర్షియల్ రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త ఆందోళన**

**పూర్తిస్థాయి రిమోట్ వర్క్‌కు కంపెనీలు మొగ్గుచూపవని నిపుణుల అంచనా**

**పెద్ద ఇళ్లు, టైర్-2 నగరాల్లో నివాసాలకు డిమాండ్ పెరిగే అవకాశం**



**మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
2025లో రికార్డు స్థాయిలో నమోదైన ఆఫీస్ లీజింగ్ పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెరుగుతున్న ముడి చమురు ధరల నేపథ్యంలో, ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానాన్ని తిరిగి పరిశీలించాలని పిలుపునిచ్చారు. ఈ పొదుపు మంత్రం ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగంలో, ముఖ్యంగా ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్న కమర్షియల్ ఆఫీస్ మార్కెట్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందనే దానిపై తీవ్రమైన చర్చ మొదలైంది.
కరోనా మహమ్మారి తర్వాత కమర్షియల్ రియల్ ఎస్టేట్ రంగం బలంగా కోలుకుంది. జేఎల్ఎల్ నివేదిక ప్రకారం, 2025లో దేశవ్యాప్తంగా 83.3 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లీజింగ్ జరిగి రికార్డు సృష్టించింది. బెంగళూరు, హైదరాబాద్, పుణె, ముంబై వంటి నగరాలు అత్యధిక వృద్ధిని నమోదు చేశాయి. ఇలాంటి సానుకూల తరుణంలో ప్రధాని సూచన కొత్త ఆందోళనలకు దారితీస్తోంది. వర్క్ ఫ్రమ్ హోమ్ మళ్లీ పెరిగితే ఆఫీస్ లీజులు మందగించవచ్చని, పెద్ద క్యాంపస్‌ల విస్తరణలు ఆలస్యం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.
అయితే, కంపెనీలు పూర్తిస్థాయిలో వర్క్ ఫ్రమ్ హోమ్‌కు మొగ్గు చూపే అవకాశాలు తక్కువని నిపుణులు భావిస్తున్నారు. గత రెండేళ్లుగా టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి భారతీయ కంపెనీలతో పాటు అమెజాన్, జేపీ మోర్గాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా ఉద్యోగులను ఆఫీసులకు రప్పించేందుకు గట్టి ప్రయత్నాలు చేశాయి. మెరుగైన సహకారం, ఉత్పాదకత, టీమ్‌వర్క్ కోసం భౌతిక కార్యాలయాలే ముఖ్యమని అవి విశ్వసిస్తున్నాయి. సీఐఐ సర్వేలోనూ ఇదే విషయం స్పష్టమైంది.
ప్రధాని సూచన కమర్షియల్ రంగానికి ఆందోళన కలిగించినా, రెసిడెన్షియల్ మార్కెట్‌కు మాత్రం మేలు చేసే అవకాశం ఉంది. హైబ్రిడ్ పని విధానం మళ్లీ పెరిగితే, సౌకర్యవంతమైన, విశాలమైన ఇళ్లకు డిమాండ్ పుంజుకోవచ్చు. ముఖ్యంగా వరంగల్, గుంటూరు, ఒంగోలు వంటి టైర్-2, టైర్-3 నగరాలకు వలసలు పెరిగి, అక్కడి రియల్ ఎస్టేట్ మార్కెట్ బలపడొచ్చని అంచనాలున్నాయి.
మొత్తం మీద, కంపెనీలు పూర్తిగా వర్క్ ఫ్రమ్ హోమ్‌కు మారడం అసంభవం. కానీ, ఇంధన ధరల పెరుగుదల, ఇతర అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో మరింత ఫ్లెక్సిబుల్ హైబ్రిడ్ మోడల్స్‌ను అనుసరించవచ్చు. ఇది ఆఫీస్ లీజింగ్‌పై స్వల్పకాలికంగా ప్రభావం చూపినా, దీర్ఘకాలంలో భారత ఆఫీస్ మార్కెట్ స్వరూపాన్ని క్రమంగా మార్చే అవకాశం ఉంది.

# ఖర్చులు తగ్గింపు...మోడీ నుంచే మొదలవ్వాలి !

**మే, 12 (రిపబ్లిక్ న్యూస్):**
మంచో చెడో...ప్రధాని మోడీ చేసిన ఓ సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇంకా మారాల్సి ఉంది. దీనిపై పైనుంచి కింది వరకు చర్చించాలి. అదేంటంటే ఖర్చులు తగ్గించాలి. బంగారం కొనగూడదు.. ఇంధనం తగ్గించుకుని వాహనాలను మూలన పెట్టాలి. లేదా తక్కువ మోతాదులో ఇంధనం వాడుకోవాలి. దేశహితం కోసం ఇది మంచిదే. అయితే ఎవరు ఖర్చులు తగ్గించాలన్నదే ముఖ్యం. దేశ అర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి ముందుగా ఖర్చుల జాబితాను రూపొందించి తగ్గించాలి. ప్రధాని మొదలు, ఎమ్మెల్యేల వరకు ఖర్చులు తగ్గించే ప్రయత్నం నేటినుంచే మొదలు పెడితే మంచిది. ఇందులో ప్రధానంగా రాజకీయ నాయకలు నుంచి తగ్గింపు మొదలైతే దేశం దరిద్రం పోతుంది. ముందుగా వారి జీతభత్యాల్లో కోత పెట్టాలి. వేలకోట్లు జీతభత్యాలు, విమాన ఖర్చులు, కార్లు, కాన్వాయ్‌ల ఖర్చులు వెంటనే కోత విధించాలి. ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు ఇంధన వినియోగం, బంగారం కొనుగోళ్లు, వంట నూనెల వినియోగం 10 శాతం తగ్గించుకుని, ఎరువుల దిగుమతులను 50శాతం మేర తగ్గించి, అనవసర విదేశీ పర్యటనలను మానుకుంటే.. ఏడాదిలో 4500 కోట్ల డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఆదా చేయొచ్చని ఒక అంచనా. అంటే మన కరెన్సీలో దాదాపుగా రూ.4.3 లక్షల కోట్లు అన్న మాట. ఇది మంచి సలహా గనక ఎవరు తగ్గించుకోవాలన్న చర్చ మొదలు పెట్టాలి. అందుకే రాజకీయంగా అవుతున్న దుబారాను ముందుగా తగ్గించాలి. ఈ ఖర్చులు తగ్గితే విదేశీ మారకం నిల్వలు పెరుగుతాయి. దేశ జిడిపి పెరుగుతుంది. ప్రజలకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు దక్కుతాయి. రాజకీయ నాయకులు జీతభత్యాలు, కార్లు, విమానాలు, హెలికాప్టర్ల ఖర్చులు, అనవసరంగా విదేశీ టూర్లు, ఉచిత పథకాలు వంటివన్నింటిపైనా బ్యాన్ విధించాలి. ముందుగా ప్రధాని మోడీ టూర్లు తగ్గాలి. సిఎంల ప్రమాణాలకు సిఎంలను, కేంద్రమంత్రులను పిలవడం వల్ల ఎంత ఖర్చయ్యిందో లెక్కలు చెప్పాలి. అట్టహాసపు ప్రమాణ స్వీకారాల ఖర్చును దేశంపై రుద్దడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. చంద్రబాబు లాంటి వారు హెలికాప్టర్లు వేసుకుని పెన్షన్లు పంచడానికి వెళ్లడాన్ని నిషేధించాలి. అనవసర ఖర్చులతో రాష్ట్ర ఖజానాలను గుల్లచేసిన వారినుంచి ఆ మొత్తాలను రాబట్టాలి. ఇందుకోసం ఎంతటి కఠిన నిర్ణయమైనా తీసుకున్నా ఫర్వాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ బాగా ఉందంటే...అందుకు విదేశీ మారక నిల్వల మొత్తమే రుజువు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఒక దేశం ఎంత ధనికమైనది, ఎంత సురక్షితమైనది అని చెప్పడానికి ఈ ఫారెక్స్ రిజర్వులు కొలమానం లాంటివి. ఇవి తగ్గుతాయంటే మనం దిగుమతులను తగ్గించాలి. మన వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు అమ్ముకోవాలి. ఇక్కడ రైతులు ధాన్యం కొనుగోళ్లు లేక దిగాలు పడుతున్నారు. అందువల్ల దేశీయంగా ఉత్పత్తి అయిన వస్తువులను వాడుదాం. అప్పుడు కూడా భారీగా ఖర్చులు తగ్గుతాయి. మోడీ ఇచ్చిన సలహాలను పాజిటివ్‌గా తీసుకుంటే మంచిదే. అయితే ఇది రాజకీయ నాయకులకు మాత్రమే హెచ్చరిక కావాలి. వారే తమ ఇంటి నుంచి సంస్కరణలు ప్రారంభించాలి. ఇకపోతే ప్రధాని మోదీ తన ప్రసంగంలో బంగారం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడానికి కారణం ఏంటంటే.. భారతీయులు ఏడాదికి సగటున కొనే పసిడి దాదాపు 700-900 టన్నులని అంచనా! దీని విలువ సుమారు రూ.13.69 లక్షల కోట్లు. 2024-25తో పోలిస్తే.. 2025-26లో మన బంగారం దిగుమతులు దాదాపు 24శాతం పెరిగాయి. భారతీయులు కొనే బంగారంలో 90 శాతానికి పైగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నదే. అందుకు మనం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. కాబట్టి మోదీ చెప్పినట్లు ఏడాది పాటు బంగారం కొనకుండా ఉంటే కచ్చితంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై భారం కాస్తంతైనా తగ్గుతుంది. ఇందులో ఉన్నత వర్గాల వారి కొనుగోళ్లే ఎక్కువని గుర్తించాలి. ఉన్నత వర్గాల వారు సైతం బంగారం కొనుగోళ్లు చేపట్టకుండా చూడాలి. బంగారం దిగుమతలపై ఆంక్షలు విధించాలి. దీంతో దేశీయంగా ఇళ్లల్లో మూలుగుతున్న బంగారన్ని బయటకు తీసి ఆదాయ వనరుగా మార్చాలి. ఇవన్నీ చేయగలుగుతామని చెప్పాలి. ఇకపోతే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికార పగ్గాలు చేపట్టినప్పుడు, సామాన్యుడు తన కష్టాలన్నీ తీరిపోతాయని, భవిష్యత్తు బంగారం అవుతుందని కలలుగన్నాడు. కానీ కలలు కల్లలు అయ్యాయి. వస్తూత్పత్తి పెరిగింది. దాన్యం దిగుబడులు పెరిగాయి. కానీ ధరలు అమాంతంగా అంతకు రెట్టింపు అయ్యాయి. విద్యవైద్యం ఖరీదైన వస్తువుగా మారింది. అందుకే ప్రధాని మోడీ మాటలను సానుకూలంగా తీసుకుని నిజాన్ని మాట్లాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అచ్చే దిన్ అన్న మోడీ మంచి రోజులు నిజంగా సామాన్యుడి ముంగిట నిలిచాయా అన్నది కూడా చర్చించాలి. కానీ నినాదాల హోరులో నిజాలు సమాధి అయ్యాయి. ప్రభుత్వ ప్రకటనలు చూస్తుంటే భారతదేశం వెలిగిపోతున్నట్లు కనిపిస్తున్నది. కానీ సామాన్యుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ ఇండియా విప్లవం, మేక్ ఇన్ ఇండియా అంటూ భారీ నినాదలు బయలుదేరాయి. కానీ రాజకీయ నాయకులు బలపడుతున్నారు. ప్రజలు బలహీన పడుతున్నారు. రాజకీయ నాయకులకు ఊడిగం చేసే దౌర్భాగ్యం పెరుగుతోంది. ఒక దేశంగా మనం ఎంత గర్వంగా తలెత్తుకుంటున్నామో, అదే స్థాయిలో అప్పుల భారంతో తల దించుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తున్నది. అందుకే ఖర్చులు తగ్గించుకోవడం అవసరమే. అది రాజకీయ నాయకలు నుంచి మొదలు కావాలి. మోడీ ఒక నిర్ణయం తీసుకుని పార్లమెంటులో చట్టం చేయాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు, పెన్షన్లు ఎత్తేయాలి. విదేశీ టూర్లు, విమాన ఖర్చులపై ఆంక్షలు విధించాలి. ఉచిత పథకాలను ఎత్తేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది. మోడీ కోరుకున్న ఖర్చుల తగ్గింపు ఆలోచన కార్యరూపం దాలుస్తుంది.



-------------

# దృశ్యం 3 తెలుగు ట్రైలర్ విడుదల..

## ఈసారి వెంకటేష్ రీమేక్ లేదు!




మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' తెలుగు ట్రైలర్ విడుదలైంది. సోమవారం విడుదలైన ఈ ట్రైలర్‌తో తెలుగు ప్రేక్షకుల్లో ఉన్న ఓ ముఖ్యమైన సందేహానికి తెరపడింది. గత రెండు భాగాల్లా కాకుండా, ఈసారి వెంకటేష్‌తో రీమేక్ ఉండదని, మలయాళ వెర్షన్‌నే తెలుగులో డబ్ చేసి విడుదల చేయనున్నారని స్పష్టమైంది. మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా మే 21న ఈ చిత్రం మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

ఈసారి కథలో కొత్త కోణాన్ని చూపించబోతున్నట్టు దర్శకుడు జీతూ జోసెఫ్ తెలిపారు. "గత రెండు భాగాల్లో జార్జ్ కుట్టికి తన వెనుక ఎవరున్నారో తెలుసు. కానీ ఈసారి తనను ఎవరు వెంబడిస్తున్నారో, శత్రువు ఎవరో తెలియని భయంలో అతను ఉంటాడు. ఇదే ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెడుతుంది" అని జీతూ జోసెఫ్ వివరించారు. ఈ తెలియని భయమే ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచుతోంది.

ఇటీవల కొచ్చిలో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మోహన్‌లాల్ సరదాగా మాట్లాడుతూ.. "జార్జ్‌కుట్టిని కాపాడమని నేను చాలాసార్లు అడిగాను, కానీ అతను ఇంకా సేఫ్ కాలేదు. కాబట్టి మీరు దృశ్యం 4 కూడా ఆశించవచ్చు" అని వ్యాఖ్యానించి, సీక్వెల్స్‌పై ఆసక్తిని పెంచారు. ఈ చిత్రంలో మీనా, అన్సిబా హసన్, ఎస్తేర్ అనిల్, సిద్దిఖ్, ఆశా శరత్ వంటి వారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోనీ పెరుంబవూర్ నిర్మించిన ఈ చిత్రం రన్ టైమ్ 2 గంటల 39 నిమిషాలుగా ఉంది. సినిమాకు సెన్సార్ బోర్డు యు/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. మే 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# శర్వానంద్ 'భోగి'.. మందారంగా డింపుల్ హయతి

యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి హీరోయిన్ డింపుల్ హయతి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'మందారం' అనే పాత్రలో నటిస్తోంది.

"ప్రపంచం కోరుకున్న అందం.. కానీ ఆ ఆత్మను ఎవరూ అర్థం చేసుకోలేకపోయారు" అనే క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎర్ర చీరలో డింపుల్ హయతి ఎంతో పవర్‌ఫుల్‌గా, బోల్డ్‌గా కనిపిస్తోంది. చేతిలో విసనకర్ర పట్టుకుని తీక్షణంగా చూస్తున్న ఆమె లుక్, 1960ల నాటి వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉంది. ఆమె పాత్ర చాలా శక్తిమంతంగా, ఎవరినీ లెక్కచేయని తత్వంతో ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది.

ఇటీవలే ఈ సినిమా నుంచి మరో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆమె 'కందుల సులోచనా రాణి' అనే పాత్రలో మోదుగ ఆకులతో బుట్టలు అల్లే పల్లెటూరి యువతిగా కనిపించింది. ఈ చిత్రంలో శర్వానంద్ 'గంగ' అనే పాత్రలో నటిస్తున్నాడు.

1960ల కాలంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ఓ కల్పిత గ్రామం నేపథ్యంలో ఈ సినిమా కథ సాగుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 28న రక్షాబంధన్ కానుకగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు.



# హీరోల బాటలో రకుల్ యూటర్న్.. మరో రమ్యకృష్ణ కానుందా?

ఒకప్పుడు హీరోలు తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకొని.. ఆ తర్వాత యూటర్న్ లో భాగంగా విలన్ గా ప్రేక్షకులను మెప్పిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే గ్లామర్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ తన కెరీర్‌లో అత్యంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ఎప్పుడూ చిలిపి పాత్రలు, గ్లామరస్ రోల్స్‌తో అలరించే ఈ భామ, ఇప్పుడు ఏకంగా రామాయణంలో 'శూర్పణఖ'గా నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలో కనిపించబోతోంది. నితేష్ తివారీ ప్రతిష్టాత్మక చిత్రంలో రకుల్ చేస్తున్న ఈ ప్రయోగం చూస్తుంటే, ఆమె మరో రమ్యకృష్ణలా పవర్‌ఫుల్ విలనిజం పండించబోతోందని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ విశేషాలు మీకోసం..


నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇండియన్ బిగ్గెస్ట్ మూవీ 'రామాయణ'లో రకుల్ ప్రీత్ సింగ్ ఎంట్రీ ఖరారైందనే వార్త ఫిల్మ్ నగర్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఈ సినిమాలో రావణాసురుడి సోదరి శూర్పణఖ పాత్రను రకుల్ పోషించబోతుందట. ఎప్పుడూ కమర్షియల్ సినిమాల్లో మెరిసే రకుల్, కథను మలుపు తిప్పే ఇలాంటి క్లిష్టమైన పాత్రను ఎంచుకోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

గతంలో రమ్యకృష్ణ వంటి వారు నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలు చేసి తమ నట విశ్వరూపాన్ని చూపించారు. ఇప్పుడు రకుల్ కూడా అదే బాటలో నడుస్తోంది. హీరోయిన్ అంటే కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనకు ఆస్కారమున్న నెగటివ్ షేడ్స్ కూడా చేయగలనని ఆమె నిరూపించుకోవాలని చూస్తోంది. ఈ పాత్ర కనుక క్లిక్ అయితే, రకుల్ కెరీర్ గ్రాఫ్ పూర్తిగా మారిపోవడం ఖాయం. ఈ సినిమాలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. కన్నడ రాకింగ్ స్టార్ యష్ రావణాసురుడిగా కనిపించబోతుండగా, ఆయనకు సోదరిగా రకుల్ తన పెర్ఫార్మెన్స్‌తో పోటీ పడనుంది. ఇక యష్, రకుల్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందోనని అభిమానులు ఇప్పటి నుంచే ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. శూర్పణఖ పాత్ర రామాయణంలో చాలా కీలకమైనది. ఒకరకంగా కథలో ఘర్షణ మొదలయ్యేది ఆమెతోనే. ఈ పాత్రలో రకుల్ సక్సెస్ అయితే, భవిష్యత్తులో ఆమె కోసం మరిన్ని వైవిధ్యమైన, నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలు క్యూ కట్టడం గ్యారెంటీ. కేవలం అందంతోనే కాదు, తనలోని నటనతోనూ ఆడియన్స్‌ను భయపెట్టేందుకు రకుల్ సిద్ధమవుతోంది. స్టార్ హీరోయిన్ స్థాయి నుంచి గ్రే షేడ్ పాత్రకు యూటర్న్ తీసుకోవడం రకుల్ చేస్తున్న పెద్ద రిస్క్ అనే చెప్పాలి. కానీ, ఇలాంటి రిస్క్ తీసుకుంటేనే నటిగా గుర్తింపు వస్తుంది. మరి రామాయణంలో శూర్పణఖగా రకుల్ ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి.

# మహాకాళేశ్వరుడి సన్నిధిలో తమన్నా..

ప్రముఖ నటి తమన్నా ఈ తెల్లవారుజామున మధ్యప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయాన్ని సందర్శించారు. బ్రహ్మ ముహూర్తంలో జరిగే అత్యంత పవిత్రమైన 'భస్మ హారతి' సేవలో ఆమె పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, తన స్నేహితురాలు, నిర్మాత ప్రజ్ఞా కపూర్‌తో కలిసి ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. వేద మంత్రోచ్ఛారణలు, గంటల నాదాల మధ్య జరిగిన ఈ క్రతువులో తమన్నా అత్యంత భక్తిశ్రద్ధలతో లీనమై ప్రార్థనలు చేస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

దర్శనం అనంతరం తమన్నా మీడియాతో మాట్లాడుతూ, "దైవ పిలుపు ఉన్నప్పుడే ఎవరైనా ఈ క్షేత్రాన్ని దర్శించుకోగలరు. ఈ రోజు భస్మ హారతిని వీక్షించే అవకాశం కలగడం నా అదృష్టం. అక్కడ కూర్చుని ఆ ఆధ్యాత్మిక ప్రకంపనలను అనుభూతి చెందడం ఒక గొప్ప శక్తిని ఇచ్చింది" అని తన సంతోషాన్ని పంచుకున్నారు. ఆలయ గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, తన రాబోయే ప్రాజెక్టులు విజయవంతం కావాలని మొక్కుకున్నారు. సినిమాల విషయానికి వస్తే, తమన్నా త్వరలో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వ్యాన్' అనే ఫోక్‌లోర్ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఏక్తా కపూర్, టీవీఎఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 ఆగస్టు 28న రక్షా బంధన్ కానుకగా విడుదల కానుంది. మధ్య భారతదేశంలోని దట్టమైన అడవుల నేపథ్యంలో, పురాతన ఇతిహాసాలు, దేవాలయాల చుట్టూ ఈ కథ సాగనుంది. దీపక్ మిశ్రా, అరుణభ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.



# ఎన్టీఆర్-నీల్ క్రేజీ అప్డేట్.. ముందుగానే ఫస్ట్ గ్లింప్స్?

2027 జూన్ 11న సినిమా రిలీజ్ అని తాజా సమాచారం

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్' ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రంపై దేశవ్యాప్తంగా అంచనాలు నెలకొన్నాయి. కాగా, తారక్ పుట్టినరోజు సందర్భంగా మే 20న ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేస్తారని అందరూ భావించారు. అయితే, అభిమానుల ఉత్సాహాన్ని మరింత పెంచేలా మేకర్స్ ఒక రోజు ముందుగానే ఈ గ్లింప్స్‌ను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మే 19 అర్ధరాత్రి 12 గంటలకు ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసి, తారక్ పుట్టినరోజు వేడుకలను ముందుగానే ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. దీంతో అభిమానుల సంబరాలు అర్ధరాత్రి నుంచే మొదలయ్యే అవకాశం కనిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ పాన్-ఇండియా చిత్రం '===' తర్వాత తారక్ చేస్తున్న సోలో ప్రాజెక్ట్ కావడంతో దీనిపై భారీ హైప్ నెలకొని ఉంది. ఈ చిత్రాన్ని 2027 జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. ప్రశాంత్ నీల్ మార్క్ యాక్షన్, ఎలివేషన్స్‌తో తారక్‌ను ఎలా చూపిస్తారోనని సినీ ప్రియులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.



# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించండి

**మే 21వ తేది నుండి జూన్ 2వ తేది వరకు సప్లిమెంటరీ పరీక్షలు**

**మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయనున్న 10,115 మంది విద్యార్థులు**

**ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలకు వ్రాయనున్న 5,928 మంది విద్యార్థులు**

**43 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**





**నంద్యాల బ్యూరో, మే, 12 (రిపబ్లిక్ న్యూస్):** ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్ఐఓ శంకర్ నాయక్, ఎఓ సుభాకర్, డిఈసి మెంబర్లు సునీత, శ్రీకాంత్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుంచి జూన్ 2వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉ.9.గం.ల నుండి మ.12.గం.ల వరకు మొదటి సంవత్సర పరీక్షలు, మ.2:30.గం.ల నుండి సా.5:30 గం.లకు ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి 10,115 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 5,928 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణ నిమిత్తం 43 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆశా, ఎఎన్ఎంలతో మెడికల్ కిట్స్ ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్స్ మూసి ఉంచేలా చూడాలన్నారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సున్నిత/సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా పూర్తి అయిన తర్వాత పరీక్షా పత్రాలను ఎప్పటికపుడు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# తిమ్మాపురం గ్రామంలో వైభవంగా ధ్వజస్తంభ మేఖలాలు,ఆంజనేయ స్వామి గ్రామోత్సవం

**నేడు ఆంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్ట,ధ్వజస్వంభంపై కొలువుదీరనున్న మేఖలాలు**







**మహానంది, మే 12 (రిపబ్లిక్ న్యూస్):-** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో ధ్వజస్తంభ మేఖలాలు, నూతనంగా కొలువుదీరనున్న ఆంజనేయస్వామివారికి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉదయం శివ రామాలయంలో రుత్వికులు రామ్మూర్తి శర్మ, రఘుకుమార్ శర్మ,రామ శర్మ, మనోహర్ శర్మ , భోగింద్ర శయన్ శర్మ, సుబ్రహ్మణ్యం శర్మ వేద మంత్రాలతో మహా స్నపనం, నవగ్రహ అష్టదిక్పాలక, వాస్తు, మూలమంత్ర అవనం, అభిషేకార్చనలు, ధాన్యాధివాసం, మూలమంత్ర హోమము, పూర్ణాహుతి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ గ్రామోత్సవం నిర్వహించారు.భక్తులు కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జలధార - జలహారతి ద్వారా పాణ్యం చెరువుకు నూతన హంగులు

**చెరువు కట్ట వద్ద వాకింగ్ ట్రాక్, పార్కు, ఓపెన్ జిమ్ పనులకు భూమిపూజ**

**గ్రామీణాభివృద్ధి - పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**








**నంద్యాల బ్యూరో, మే 12 (రిపబ్లిక్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం జలధార - జలహారతి కార్యక్రమంలో భాగంగా పాణ్యం మండలంలోని పాణ్యం చెరువు కట్ట వద్ద చేపట్టనున్న అభివృద్ధి పనులకు పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలవనరుల సంరక్షణతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పాణ్యం చెరువు కట్ట పరిసరాలను పర్యాటక, వినోద కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సుమారు రూ.48 లక్షల అంచనా వ్యయంతో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పార్కు, బెంచీలు మరియు సోలార్ లైట్ల ఏర్పాటు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జలధార - జలహారతి కార్యక్రమం ద్వారా చెరువుల అభివృద్ధితో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం, పర్యావరణ పరిరక్షణ మరియు గ్రామీణ జీవన ప్రమాణాల మెరుగుదల సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాణ్యం చెరువులో పేరుకుపోయిన పూడికను రైతులు స్వచ్ఛందంగా తమ వ్యవసాయ భూములకు తరలించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఉపాధి హామీ పథకం కింద రూ.4.5 లక్షల మేర సీడ్ అప్లికేషన్లు మంజూరయ్యాయని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా మంజూరు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. జలధార పథకంలో భాగంగా అమలు చేస్తున్న "చైన్ ఆఫ్ ట్యాంక్స్" విధానంలో పాణ్యం చెరువు 24వ క్యాస్కేడ్‌లోని మూడవ చెరువుగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ విధానం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలాల స్థాయి కూడా మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పశువుల సంరక్షణ కోసం రూ.10 లక్షల వ్యయంతో క్యాటిల్ హాస్టల్ నిర్మాణానికి స్థలం గుర్తించాలని డ్వామా పీడీని కలెక్టర్ ఆదేశించారు. చేపల పెంపకానికి ప్రోత్సాహకంగా రూ.10 లక్షల అంచనా వ్యయంతో ఫిష్ పాండ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక హైస్కూల్ చుట్టూ సుమారు 1.5 కిలోమీటర్ల మేర కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని రెండు విడతల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల భద్రతతో పాటు పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నంద్యాల పీవీ నగర్ ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**నంద్యాల మే 12( రిపబ్లిక్ న్యూస్) :** చింతలపల్లి వాసు ఆధ్వర్యంలో నంద్యాల పీవీ నగర్ లోని మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుమారు 200 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులు భక్తి ప్రవృత్తులతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు దాతల సహకారంతో మరియు చింతలపల్లి వాసు నరసింహ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి వాసు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి బయట పేట అరుంధతి నగర్ సేవా కార్యక్రమంలో దాతల సహకారంతో చేస్తున్నాను అని తెలిపారు. మరియు భవాని పూజ. ముగ్గుల పోటీలు. వినాయక చవితి ప్రతి ఇంటికి మట్టిగణేష్ విగ్రహాలు . మరియు ఉగాది పండగ రోజు ఇంటింటికి కాసాయి జెండాలుఇస్తున్నామని తెలిపారు

# చారిత్రక రాతప్రతుల సంరక్షణ కు చర్యలు చేపట్టండి.

**..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**



**కర్నూలు, మే 12( రిపబ్లిక్ న్యూస్) :** జిల్లాలో చారిత్రక రాతప్రతులను సేకరించి, వాటి సంరక్షణ కు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ప్రాచీన రాత ప్రతుల సేకరణ, సంరక్షణ,డిజిటలైజేషన్ అంశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మన దేశ అమూల్యమైన రాతప్రతుల, తాళ పత్రాలు సంరక్షణను ప్రోత్సహించడం కోసం " జ్ఞాన భారతం 'అనే ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రారంభించబడిందని తెలిపారు. "జ్ఞాన భారతము" కార్యక్రమం భాగంగా జిల్లాలో మనుస్క్రిప్ట్ (పురాతన గ్రంథాలు/తాళపత్ర గ్రంథాలు) సర్వే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రజలు, పండితులు, గ్రంథాలయాలు, మ్యూజియంలు, మఠాలు మరియు ఇతర సంబంధిత సంస్థల వద్ద ఉన్న పురాతన మనుస్క్రిప్ట్‌ను గుర్తించి, వాటి వివరాలు, ప్రతులను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం ద్వారా మన ప్రాచీన జ్ఞాన సంపదను సంరక్షించడం, డిజిటలైజేషన్ ద్వారా భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.సమావేశంలో జడ్పీ సీఈఓ రమణా రెడ్డి,సెట్కూరు సీఈఓ డా ॥ వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి జి. లక్ష్మీ నారాయణ,పురావస్తు శాఖ అధికారి మహేంద్ర నాయుడు, తెలుగు అధ్యాపకులు డా ॥ పార్వతి, చరిత్ర అధ్యాపకులు డా ॥ జయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జలధార జలహారతి పనులతో భూగర్భ జలాల పెంపు

**..చెరువుల అనుసంధానం ద్వారా రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం. -..జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి.**

**..జిల్లాలో జలధార జలహారతి కింద 4,100 పనులు గుర్తింపు 2,100 పనులు మంజూరు 1,100 పనులకు గ్రౌండింగ్ పూర్తి.**







ఓర్వకల్లు ప్రతినిధి, మే 1,(రిపబ్లిక్ న్యూస్) మంగళవారం రోజున కలెక్టర్ సోమయాజుల పల్లె గ్రామంలోని జలధార జల హారతిలో భాగంగా సోమయాజుల పల్లె కుంట వర్క్ ను విసిట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అసిస్టెంట్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంపీడీవో సిడిసిఎల్ఆర్సి కోర్సు డైరెక్టర్ వ రెవిన్యూ వాళ్లు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏ ఏ లు డి ఇ లు పాల్గొనడం జరిగినది జల ధార జరహారతి లో భాగంగా కలెక్టర్ మేడం భూమి పూజ చేయడం జరిగింది అనంతరము ఉపాధి శ్రామికులతో మాట్లాడడం జరిగినది అక్కడినుండి సెన్సెస్ లో భాగంగా సెన్సెస్ ఏ విధంగా జరుగుతుందో పరిశీలించడం జరిగినది అనంతరము కాలుబుగ్గ నర్సరీకి వచ్చి నర్సరీనంత సందర్శించడం జరిగినది నర్సరీని పరిశీలించి అందులో ఎన్ని రకాలమొక్కలు ఎన్ని మొక్కలు పెంచుతున్నారు ప్లాంటేషన్ మేనేజర్ ను అడగడం జరిగినది

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com